నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
ఆదివారం | అక్టోబర్ 27, 2024 | www.navatelangana.com

ఒకే ట్రాక్‌పై ఎదురెదురుగా రెండు రైళ్లు

- బోధన్‌లో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో శనివారం ఎదురెదురుగా ఒకే ట్రాక్ పై రైళ్లు రావడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. బోధన్ నుంచి బయలుదేరిన గూడ్స్ రైలు శక్కునగర్ రైల్వే స్టేషన్ వరకు వెళ్ళింది. ఇదే ట్రాక్ పై నిజామాబాద్ నుంచి ఎదురుగా రాయలసీమ ఎక్స్ ప్రెస్ వచ్చింది. దాంతో ఒకే ట్రాక్ పై రెండు రైళ్లు ఎదురెదురుగా వస్తున్నట్లు గుర్తించిన రైల్వే అధికారులు అప్రమత్తమయి గూడ్స్ రైలును అక్కడే నిలిపి వేసి వెనక్కు రప్పించారు. గూడ్స్ రైలు ముందుకు వెళ్లి తిరిగి వెనక్కి రావడంతో బోధన్ - బాన్సువాడ, మోస్రా రోడ్డు రైల్వే గేట్ ల వద్ద గంటకు పైగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.


రైల్వే గేట్ వద్ద బారులు తీరిన వాహనాలు

అక్రమంగా తుపాకీ కలిగి ఉన్న వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తుపాకీ కలిగి ఉన్న కేసులో ఓ వ్యక్తిని శనివారం రిమాండ్‌కు తరలించినట్టు ఎల్లారెడ్డి ఎస్ఐ మహేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డి మండల పరిధిలోని వెల్లుట్లపేట గ్రామానికి చెందిన రాణా ప్రతాప్ సింగ్ అనే వ్యక్తి తన వద్ద ప్రమాదకరమైన నాటు తుపాకీని పెట్టుకుని కోతులను, పందులను తరమడానికి వాడుతున్నట్టు సమాచారం వచ్చింది. దీంతో ఫారెస్ట్ అధికారులు అతని ఇంట్లో సోదాలు చేసి నాటు తుపాకీని స్వాధీనం పరుచుకొని స్థానిక ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి నిందితున్ని బాన్సువాడ కోర్టులో హాజరు పరిచామని, న్యాయమూర్తి ఉత్తర్వుల మేరకు రిమాండ్‌కు తరలించామని ఆయన తెలిపారు.

మతరాజ్యంతో ప్రజాస్వామ్యం అపహస్యం


సీపీఐ(ఎం) జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గంగాధరప్ప

- రాజ్యంగ హక్కులు హరింపు
- మహిళలకు రక్షణ లేకుండా పోతోంది
- రాష్ట్రంలో ఉచిత బస్సుతో.. పథకాలన్నీ అమలు చేసినట్టు కాదు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి. జ్యోతి
- ప్రజా శ్రేయస్సే సీపీఐ(ఎం) లక్ష్యం
- పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్
- అట్టహాసంగా ప్రారంభమైన సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లా 23 మహాసభలు



మహాసభల బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు టి.జ్యోతి

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్/కంఠేశ్వర్/నిజామాబాద్‌సిటీ

'దేశ ప్రజానీకం అనేక సమస్యలు ఎదుర్కొంటుంది. ఆర్థిక సంక్షోభం ముంచుకొస్తున్న వేళ.. అదాయ అసమానతలు పెరుగుతున్నాయి. ఉద్యోగుల, కార్మికుల వేతనాలు తగ్గుతుండగా.. బడా కార్పోరేట్ వ్యాపారుల వాటా అమాంతంగా పెరుగుతోంది. ఫలితంగా ఉద్యోగులు, మహిళలు ఉద్యోగాలు కోల్పోతున్నారు. వీటన్నింటి నుంచి దృష్టి మరల్చేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏలోని బీజేపీ ప్రభుత్వం మత ఉద్రేకాలను రెచ్చగొడుతోంది. దేశాన్ని మత రాజ్యంగా మార్చాలని చూస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిగా హరిస్తున్నారు. అభిప్రాయం వ్యక్త పరిచే అవకాశం లేకుండా చేస్తున్నారని' సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి అన్నారు. సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లా 23వ మహాసభలు జిల్లా కేంద్రంలో శనివారం అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. తొలిరోజు నగరంలోని ధర్నాచౌక్ నుంచి రైల్వేస్టేషన్, ఖలీల్‌వాడీ మీదుగా మహాసభలు జరిగే రాజీవ్‌గాంధీ ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం సభ ప్రాంగణంలో సీపీఐ(ఎం) జెండాను పార్టీ సీనియర్ నాయకులు గంగాధరప్ప ఆవిష్కరించారు. అనంతరం సీతారాం ఏచూరీకి నివాళి అర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు.

ముందుగా టి. జ్యోతి ప్రసంగించారు. 'రాజకీయ అవినీతి, అప్పులు, ప్రపంచ బ్యాంక్ షరతులతో బంగ్లాదేశ్‌లో ఆర్థిక సంక్షోభం చుట్టుముట్టింది. విద్యార్థుల ఉద్యమాలతో ఆ దేశ ప్రధాని దేశం విడిచి పారిపోవాల్సి వచ్చింది. అదే విధంగా శ్రీలంకలో సైతం పాలు, పండ్లు, కనీసం బ్రెడ్ దొరకని పరిస్థితి నెలకొనడంతో ప్రజలు పెద్దఎత్తున తిరుగుబాటు చేపట్టారు. వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టడంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో వామపక్ష అభ్యర్థి దిసనాయకేకు పట్టం కట్టారు. పాలకుల తీరుతో ప్రజలకు వచ్చే ఆక్రోశం, పోరాటాలకు చేయూతనిచ్చేవి వామపక్షాలే అని మరోసారి నిరూపితమైంది.

దేశంలో మూడో సారి అధికారంలోకి రావాలని బీజేపీ ప్రభుత్వం ఉవ్విళ్లురింది. కానీ ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టినట్టు చేయడంతో సీట్ల సంఖ్య తగ్గి.. ఇతర పార్టీలను కలుపుకొని అధికారంలోకి వచ్చింది. అయినా బీజేపీ తీరు మారలేదు. ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ప్రజల ఆకలి గోడు పట్టించుకోలేదు. విద్యా, వైద్య రంగాలకు అత్యంల్పంగా కేటాయింపులు చేశారు. ఉద్యోగ కల్పన మరిచింది. ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారు' అని మండిపడ్డారు.

కార్పోరేట్‌ల సేవలో తరిస్తూ..

అంతర్జాతీయంగా ఒక వైపు పెట్రో ముడిచమురు ధరలు తగ్గుతున్నా.. దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం తగ్గించడం లేదని విమర్శించారు. వీటి ధరల పెరుగుదల వల్ల రవాణ రంగం ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతూ ప్రజలపై భారాలు పడుతున్నాయని అన్నారు. కానీ బీజేపీ మాత్రం కార్పోరేట్‌లకు కొమ్ముకాస్తూ.. అధిపతులకు లాభాలు కల్పించేలా ప్రజలపై భారాలు వేస్తుందని మండిపడ్డారు. ప్రజల పక్షాల ఆలోచించడం లేదని అన్నారు.

దేశంలో మహిళలకు రక్షణ లేదు

'ఒక వైపు దేశంలో మహిళలకు రక్షణ లేకపోగా.. మరోవైపు మహిళా ఓట్లను కొల్లగొట్టేందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకొస్తున్నట్టు లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కానీ దాని అమలుకు మాత్రం నిర్దిష్ట గడువు విధించకుండా దేశ వ్యాప్త జనాభా లెక్కలు, కుల గణన, నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ చేపట్టిన తర్వాత చేస్తామంది. దేశంలో రోజుకు 88 మంది మహిళలపై లైంగికదాడులు జరుగుతున్నాయని, సుమారు 40 మంది బాలికలపై నేరపూరిత ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మహిళలపై లైంగికదాడికి పాల్పడిన డేరా బాబాకు అనేకమార్లు పెరోల్ ఇస్తు.. ఎన్నిల ప్రచారంలో వినియోగించుకుంది. మరో వైపు గుజరాత్‌లో బిల్కిస్‌బానో గర్భిణిని లైంగికంగా దాడి చేసి, వారి కుటుంబీకులను హత్య చేసిన నిందితులకు క్షమాభిక్ష పెట్టి జైలు నుంచి విడుదల చేయించింది. వారికి పూలమాలలతో సన్మానం చేయడం మహిళల పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధి అర్థం చేసుకోవచ్చు. ఆఖరికి కుస్తీ పోటీల్లో తలపడుతున్న వినేశ్ పొగట్‌పై లైంగికవేధింపులు చేస్తున్నారని ఫిర్యాదు చేసినా బ్రిజ్‌భూషన్‌పై చర్యలు తీసుకోకపోగా.. ఆయన కొడుకుకు ఇటీవల ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలిపించుకుంది. వినేశ్‌ను ప్రభుత్వం తిరస్కరించినా.. ప్రజలు గెలిపించుకున్నారని తెలిపారు.

ఉచిత బస్సుతో.. పథకాలన్నీ అమలు చేసినట్టు కాదు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తుందని, అయినా ఎన్నికల కంటే ముందు ఇచ్చిన హామీలు అమలు చేసిన దాఖలాలు లేవని అన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం.. పథకాలన్నీ అమలు చేసినట్టు కాదని ఎద్దేవ చేశారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, రైతుభరోసా అడిగితే మళ్లొచ్చే పంటకు ఇస్తామనడం సరికాదని అన్నారు. ఆశాల, అంగన్‌వాడీల, బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే ప్రజలు కాంగ్రెస్‌ను ఎన్నుకున్నారని, కానీ బీఆర్ఎస్, కాంగ్రెస్ పరస్పర ఆరోపణలు చేసుకోవడంతో మధ్యలో బీజేపీకి అవకాశం కల్పించిన వారవుతు న్నారని అన్నారు. హైడ్రా పేరుతో భయబ్రాంతులకు గురి చేస్తుందని, పెట్టుబడి దారులు.. చట్ట విరుద్ధంగా, అక్రమగా కట్టిన నివాసాలను కూల్చివేయాల్సిందేనని, కానీ రూపాయి రూపాయి పోగు చేసుకొని అన్ని అనుమతులతో సొంతింటికల నెరవేర్చుకున్న మధ్యతరగతి, పేదల ఇండ్లను కూల్చొద్దని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్లతో కాళేశ్వరం పనులు చేపట్టినట్టు చెప్తే.. ప్రస్తుత ప్రభుత్వం మూసీ పునరుజ్జీవం పేరుతో ప్రజాధనం లూటీ చేసేందుకు యత్నిస్తుందని విమర్శించారు. సుందరీకరణ ఎవరికి కావాలని ప్రశ్నించారు. జిల్లాలో పసుపు బోర్డు, షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ ఏమైందని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుజాత, విఘ్నేశ్, జంగం గంగాధర్, కొండ గంగాధర్, నగర కమిటీ సభ్యులు కటారి రాములు పాల్గొన్నారు.




సీతారాం ఏచూరీకి నివాళి అర్పిస్తున్న నాయకులు

ఓట్లు, సీట్లు కాదు.. ప్రజాశ్రేయస్సే సీపీఐ(ఎం) లక్ష్యం

పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్

'ప్రజలను సమీకరిస్తూ.. ప్రజా ఉద్యమాలు చేపడుతున్నాం. కార్మిక, కర్షక, పేదలకు అందగా నిలుస్తున్నాం. ఓట్ల కోసం, సీట్ల కోసం కాకుండా ప్రజా శ్రేయస్సుకు నిస్వార్థంగా కృషి చేస్తున్నామన, ప్రజా శ్రేయస్సే సీపీఐ(ఎం) లక్ష్యమని' ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. జిల్లా మహాసభల్లో ప్రసంగంచారు. నిజామాబాద్ జిల్లాను పాలకుల అసమర్థ విధానాలతో వెనుకపడేశారని, పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వీలు ఉన్నా.. ఏర్పాటు చేయలేదని అన్నారు. కొత్తవి ఏర్పాటుచేయకపోవగా ఉన్నవి మూసివేస్తు న్నారని దుయ్య బట్టారు. ఖనిజాలు, వనరులు లేని చెప్తున్నారని, కానీ బీడీ పరిశ్రమను ఏర్పాటు చేస్తే లక్షలాదిమందికి ఉపాధి కల్పించే అవకాశం ఉందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారికి బీడీ పరిశ్రమ ఏర్పాటు చేసుకునేందుకు అవ కాశం ఇస్తున్నారని, అదే ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తే అనేక మందికి ఉపయోగం కలిగే అవ కాశం ఉందని అన్నారు. సాగుకు అనువైన అసైన్డ్ భూములు ఉన్నాయని, ఇండ్ల స్థలాలకే కేటాయించేం దుకు ఉన్నా.. ప్రభుత్వం పేదలకు ఇవ్వదని, కానీ పాలకులు కబ్జాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రధాని మోడీ, గత సీఎం కేసీఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, కానీ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఇండ్ల పోరాటం చేపట్టి ఇండ్ల స్థలాలు కేటాయించినట్టు తెలిపారు. నగరంలో బహుజన కాలనీ, దొడ్డికొమురయ్య కాలనీ, ఆర్మూర్‌లో సుందరయ్య కాలనీ తదితర ప్రాంతాల్లో పోరాటం చేపట్టి పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించినట్టు తెలిపారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ, చేతినిండి పని దొరికే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సీపీఐ(ఎం) వెంట నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.


మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్


మహాసభలో నవతెలంగాణ టీమ్

అలరించిన అభ్యుదయ పాటలు

మహా సభలు పురస్కరించుకొని ప్రజానాట్య మండలి ప్రతినిధులు ఆలపించిన అభ్యుదయ పాటలు పార్టీ కార్యకర్తలను, నాయకులను అలరించాయి. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ 'ఏమి ఇచ్చి నీ రుణం తీర్చుకోనమ్మ.. ఎర్రజెండా' పాట ఆలపించగా.. పీఎన్ఎం జిల్లా కార్యదర్శి సిర్పలింగం ఓ అరుణపతాకమా.., లాల్ సలాం పాటను పాడారు. అదే విధంగా సీతారాం ఏచూరీపై ప్రత్యేకంగా గీత రచన చేసి ఆలపించారు.


ఆనంద్


సిర్పలింగం



ధర్నా చౌక్ నుంచి రైల్వేస్టేషన్ మీదుగా రాజీవ్‌గాంధీ ఆడిటోరియానికి ప్రదర్శనగా వెళ్తున్న సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు

ఉపాధి లేక వలసలు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు



జిల్లాలో ఉపాధి లేక ఇంకా వలసలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ రంగంలో పని చేసే కార్మికులకు సైతం కనీస వేతనం అమలు చేయడం లేదు. జిల్లాలో అసంఘటిత రంగ కార్మికులు ఎక్కువ. పరిశ్రమలు లేక ఉపాధి లేక ముంబాయ్, దుబాయ్‌కు వసలు కొనసాగుతూనే ఉన్నాయి. వీడీసీల దౌర్జన్యాలు కొనసాగుతున్నాయి. ఎదురుతిరిగితే బహిష్కరణ. పాలకులు పట్టించుకోవడం లేదు. వారికే వత్తాసు పలుకుతున్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం ప్రజాసంఘాలు నిత్యం పోరాటం చేస్తున్నాయి. పసుపు బోర్డు హామీని గతంలో బీఆర్ఎస్ అమలు చేయలే, ప్రస్తుతం బీజేపీ ఎంపీ కూడా అమలు చేయడం లేదు. అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదు. సింగల్ రైల్వే లైన్‌ను డబ్లింగ్ చేయట్లే. రాబోయే కాలంలో ఐక్య ఉద్యమాలతో ప్రజలను సంఘటితం చేస్తూ పోరాటాలు చేపడతామని తెలిపారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత లేదు

పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పల్లపు వెంకటేష్



ప్రభుత్వం తరఫున ప్రజలకు సేవ చేసినప్పటికీ కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేదు. అలాగే ఇన్సూరెన్స్ సౌకర్యాలు ఏమి అమలు చేయకుండా సంవత్సరాల తరబడి చాకిరీ చేయించుకుం టుంది. ముఖ్యంగా అంగన్‌వాడీ వర్కర్లు , ఆశా వర్కర్లు, లిఫ్ట్ ఇరిగేషన్ వర్కర్లు, మున్సిపల్ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు, ఏఎన్ఎం , వీళ్ళందరూ చివరికి ప్రభుత్వం తరఫున పని చేసి చివరికి చనిపోయినా కూడా అంత్యక్రియలకు కూడా ఏ ప్రభుత్వాలు రూపాయి ఇచ్చినటువంటి పాపాన పోలేని పరిస్థితి ఉంది.

గత ప్రభుత్వ బాటలోనే..

పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శంకర్ గౌడ్



బంగారు తెలంగాణ పేరుతో ఒక నాయకుడు 10 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజల్ని మోసం చేస్తే.. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చినటువంటి రేవంత్ రెడ్డి సర్కార్ ఈరోజు అదే బాటలో నడుస్తున్న పరిస్థితి ఉంది. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, రాష్ట్రాన్ని దివాలా పరిస్థితికి తెస్తున్నారు. పోరాడితే పోయేవి బానిస సంకెళ్లు. పోరాడితే వచ్చేవి మన హక్కులు. పోరాడితే మారేది మన భవిష్యత్తు. కాబట్టి మన భవిష్యత్ మారాలంటే రేపు మన పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే రేపు రాబోయే కాలం సుఖవంతంగా ఉండాలంటే మనం పోరాటం చేయక తప్పదు. అవసరమైతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మనకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోయే సంవత్సర కాలంలోనే పోరాటాలను ఉధృతం చేసి ఈ ప్రభుత్వాన్ని తరిమి తరిమి కొట్టాలి.

కేంద్రం, రాష్ట్రంలో నియంతల పాలన

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌వి రమ



ఎన్నికలకు ముందు ఓ మాట, ఎన్నికల తర్వాత ఓ మాట చేపట్టడం పాలకులకు అలవాటుగా మారింది. ఇది వరకు కేసీఆర్ మన నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ రాష్ట్రం వచ్చాక.. సొంత రాష్ట్రంలో కార్మికుల, కర్షకుల సమస్యలు పరిష్కరించలేదు. అందుకే ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్‌ను గెలిపిస్తే.. పది నెలలు దాటుతున్నా. కార్మికులను పట్టించుకున్న పాపానపోలేదు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సైతం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్‌కోడ్‌లు తీసుకొచ్చింది. సాగు చట్టాలను తీసుకొస్తే.. రైతులు 13 నెలల పాటు పోరాటం చేయడంతో వెనక్కు తీసుకుంది. మళ్లీ వాటిని అమలు చేయాలని చూస్తుంది. బీడీ రంగంపై అనేక ఆంక్షలు విధిస్తూ.. ఈ రంగంపై బతుకుతున్న పేదల ఉపాధిన దెబ్బతీస్తుంది. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో నియంతల పాలన కొనసాగుతుంటది. అధికారంలో ఉన్నా.. లేకున్నా.. ప్రజల కోసం పోరాటాలు చేపట్టేది సీపీఐ(ఎం). ప్రజా పోరాటాలతోనే అనేక సమస్యలు పరిష్కారం అవుతాయి. సమస్యల పరిష్కారం వైపే పార్టీ నిలబడుతుందని, అధికార పక్షంతో అంటకాగబోదని తేల్చి చెప్పారు.

బీజేపీ కంటే ముందు రాముడు లేడా..?

పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు



మతం, రాముడు పేరుతో బీజేపీ లబ్దిపొందాలని చూస్తుంది. బాలరాముడి విగ్రహ ప్రతిష్ట అర్హత లేదని అయోధ్య ఉన్న పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిని అక్కడి ఓటర్లు ఓడించారు. బిజెపి వారు చెప్తేనే రాముడు ఉన్నాడని లేదంటే అంతకుముందు ఎవరికి తెలియదనే విధంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవ చేశారు. రాముడు ఎప్పటినుండో ప్రజలకు తెలుసని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో మూసీ నది అనే కొత్త నినాదాన్ని ఎత్తుకున్నారని, అటు కేంద్రంలో కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విధించి కార్మికులను ఇబ్బందులు పాలు చేస్తున్నారని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలిని పోలుస్తూ తెలంగాణ సామెతని గుర్తుచేస్తూ రెండు ప్రభుత్వాల ధోరణిని 'తోటోడు తొడ కోసుకుంటే మరొకరు మెడ కోసుకున్నాడు' అనే సామెతని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ఒకప్పుడు ఒకరు లేదా ఇద్దరు పిల్లలు అవసరం అనేవారు కానీ ఇప్పుడు ఇంకొకరితో స్నేహం చేయడంతో ఇష్టం వచ్చినంతమందిని పిల్లలను కనండి అని మాట్లాడడం ఎంతవరకు సబమని ప్రశ్నించారు. ప్రజలకు కష్టాలు వస్తేనే ఎర్రజెండ కనబడుతుంది అని ఇప్పుడు, ఎప్పుడు, ఎల్లప్పుడూ కూడా ఎర్రజెండా ప్రజల వైపే ఉంటుందని, ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు.

పోరాటాలతోనే హక్కులు, వేతనాలు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూర్జహాన్



ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న ఆశాలకు, గ్రామపంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదు. జీపీ కార్మికుల వేతనాలు సైతం బకాయిలో ఉంటున్నాయి. పండగలు పోతున్నా. వేతనాలు పడటం లేదు. దీంతో కార్మికుల కుటుంబీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోరాడితేనే హక్కులు సాధించుకుంటామని, వేతనాలు వస్తాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై పార్టీ ఆధ్వర్యంలో మున్ముందు పోరాటాలు చేద్దామని పిలుపునిచ్చారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి



నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం సిఇసి చదువుతున్న బి.అపర్ణ అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైందని మోడల్ స్కూల్ పీడీ ముత్తెన్న శనివారం తెలిపారు. ఇటీవల నిజామాబాద్ జిల్లా నందిపేట్‌లో జరిగిన జిల్లా స్థాయి అండర్ 19 విభాగం ఖోఖో అసోసియేషన్ సెలక్షన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అపర్ణ మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నెల 28,29,30 తేదీలలో జరగబోయే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అపర్ణను అభినందించారు.

బోర్గాంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను శనివారం పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ విట్టల్ పేర్కొన్నారు. గ్రామంలో ఉదయం 8 గంటల నుంచి సిబ్బంది పనిలో నిమగ్నమై 390 తెల్లజాతి పశువులకు, 320 నల్లజాతి పశువులకు టీకాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పశువైద్య అధికారులు నాగరత్న, గంగరాజు, సిబ్బంది లక్ష్మణ్ ,సావిత్రి, నవీన్, గోపాల్ మిత్రులు భాస్కర్ గౌడ్, యశ్వంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డికి ఘనంగా సన్మానించారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టినందుకు ఆయనను అభినందించారు. యువతకు, విద్యార్థినీ, విద్యార్థులకు వారి బంగారు భవిష్యత్తుకు గ్రంథాలయ సంస్థ ఎంతో ఉపయోగపడుతుందని, అంతటి గొప్ప సువర్ణ అవకాశం దక్కినందుకు ఆయనను అభినందించారు. చైర్మన్‌ను కలిసిన వారిలో అధ్యక్షులు కే రామ్మోహన్‌రావు, ఉపాధ్యక్షులు ప్రసాద్ రావు, లావు వీరయ్య కోశాధికారి ఈవీఎల్ నారాయణ, నిజామాబాద్ డివిజన్ అధ్యక్షులు శిర్ప హనుమాన్లు, జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, రాధాకృష్ణ, సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా మహబూబ్ అలీ, ప్రధాన కార్యదర్శిగా జె.శ్రీకాంత్





నవతెలంగాణ-రెంజల్

మండలంలోని 17 గ్రామపంచాయతీల పరిధిలో పనిచేస్తున్న గ్రామ కార్యదర్శుల నూతన మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మహబూబ్ అలీ (సాటాపూర్), ప్రధాన కార్యదర్శిగా జే శ్రీకాంత్ (బాగేపల్లి), ఉపాధ్యక్షులుగా రజిని (మౌలాలితాండ), కోశాధికారిగా సిహెచ్.సాయిలు (నీల), సంయుక్త కార్యదర్శులుగా షీభ శబ్బం (దండిగుట్ట), కె.నవీన్ (కల్యాపూర్), ప్రచార కార్యదర్శిగా కృష్ణ (కూనేపల్లి), గౌరవ అధ్యక్షులుగా రాజేందర్‌రావు (రెంజల్), రాఘవేందర్ గౌడ్ (తాడ్‌బిలోలి), వెంకటరమణ (వీరన్నగుట్ట తాండ), ఈసీ మెంబర్లుగా సలాం (దూపల్లి), బి.రాణి (బోర్గం), సలహాదారులుగా సాయిబాబా (కిసాన్ తాండ), కొట్టూరు రాజు (వీరన్నగుట్ట), సునీల్ యాదవ్ (అంబేద్కర్‌నగర్), భాస్కర్ (పేపర్‌మిల్లు)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు అధ్యక్షులు మహబూబ్ అలీ పేర్కొన్నారు.

చెకుముకి సైన్స్ సంబురాల 2024 పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబురాల 2024 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతులమీదుగా శనివారం ఆవిష్కరించారు. బాల-బాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోసం నవంబర్ 7న పాఠశాల స్థాయి, నవంబర్ 21న మండల స్థాయి, నవంబర్ 28న జిల్లా స్థాయిల్లో సైన్స్ టెస్ట్ (సంబురాలు) నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రాష్ట్రస్థాయి పోటీలు డిసెంబర్ 14,15,16 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పులి జైపాల్, గౌరవ అధ్యక్షులు బాస రాజేశ్వర్, ఉపాధ్యక్షులు శ్రీహరి ఆచార్య, తుక్కడి నారాయణ, కోశాధికారి పండరి, న్యాయవాదులు శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు



పోలీస్‌స్టేషన్ వద్ద విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పోలీస్ సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ ర్యాంకులను, ఫిర్యాదులు ఎలా నమోదు చేసుకోవాలి, ఎస్‌హెచ్‌ఓ బృందం పాత్ర, ట్రాఫిక్ భద్రత, నియమాలతో సహా చట్టం అమలు తదితర వాటిపై వివరించారు. పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, వ్యక్తిగత పరిశుభ్రత అంశాలు, అత్యవసర సమయాలలో డయల్ 100 ప్రాముఖ్యతపై వివరించారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ అంకితభావాన్ని, వారి విలువైన కమ్యూనిటీ భావాన్ని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపాల్ మమ్మద్ మీనాజ్, డైరెక్టర్లు విజయ్ కర్తన్, నాగేశ్వరరావు, జాబ్రి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్



సమావేశానికి హాజరైన అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 29న నిజామాబాద్‌కు విచ్చేయనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. బీ.సీ కమిషన్ పర్యటనను పురస్కరించుకుని శనివారం ఐ.డీ.ఓ.సీలో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఆయా శాఖల అధికారులకు వారు నిర్వర్తించాల్సిన విధుల గురించి వివరిస్తూ, బాధ్యతలను పురమాయించారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఈ నెల 29న నిజామాబాద్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని బీసీ కమిషన్ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల దామాషాపై అభిప్రాయాలు సేకరిస్తుందని అన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన వారు, భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కామారెడ్డి జిల్లాకు చెందిన వారు రాతపూర్వకంగా తమ అభిప్రాయాలను కమిషన్‌కు నివేదించవచ్చని తెలిపారు. అభిప్రాయాల సేకరణ కోసం విచ్చేస్తున్న బీ.సీ కమిషన్ పర్యటన గురించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. కమిషన్ పర్యటనను పురస్కరించుకుని ఆయా శాఖల వారీగా అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను తు.చ తప్పకుండా పాటించాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అత్యంత కీలకమైన అంశంపై కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్న దృష్ట్యా, ఈ ప్రక్రియకు ఎక్కడ కూడా ఏ చిన్న అవాంతరం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. తమ అభిప్రాయాలను కమిషన్‌కు నివేదించేందుకు హాజరయ్యే వారికి సహకరించేందుకు వీలుగా రెండు హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ హెల్ప్ డెస్కుల వద్ద సరిపడా సిబ్బందిని, అవసరమైన స్టేషనరీని అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను అందజేయాల్సి ఉన్నందున రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్ విభాగాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం వినతి పత్రాలతో కూడిన పూర్తి వివరాలు, వీడియోలు, ఫోటోగ్రాఫ్స్ తదితర వాటిని కమిషన్‌కు సమర్పించాల్సి ఉన్నందున అన్నింటినీ జాగ్రత్తగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. కాగా, ఎలాంటి ఒడిదుడుకులకు తావులేకుండా అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేస్తామని అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు తెలిపారు. సన్నాహక సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి స్రవంతి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ఏక్ భారత్, శ్రేష్ఠభారత్'

నవతెలంగాణ-ఆర్మూర్

సీబీసీ ఆధ్వర్యంలో ఈ నెల 28న సోమవారం నుంచి నుంచి 29 వరకు "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్"పై ఛాయా చిత్ర ప్రదర్శన, డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'పై వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహణ, ఫోటో ఎగ్జిబిషన్‌లో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మనాయక్ శనివారం తెలిపారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఈ నెల 28 నుంచి 29వ తేదీ వరకు "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్"పై రెండు రోజుల పాటు ఛాయాచిత్ర పదర్శన ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. అందులో భాగంగా సిబిసి ఫీల్డ్ ఆఫీస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్"పై విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, రంగోలి పోటీలను ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్, సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మనాయక్ మాట్లాడుతూ.. వ్యాసరచన, రంగోలి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" ఫోటో ఎగ్జిబిషన్‌లో అతిథులు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయనున్నట్టు వివరించారు. ఈ ఫొటో ఎగ్జిబిషన్‌ను సోమవారం ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభిస్తారని తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్‌బీ) కింద జత చేసిన హర్యానా, తెలంగాణ రాష్ట్రాలలోని వివిధ ఆసక్తికరమైన అంశాలు, కళారూపాలు, వంటకాలు, పండుగలు, స్మారక చిహ్నాలు, పర్యాటక ప్రదేశాలు, క్రీడలు మొదలైన వాటిని తెలియజేసేలా ఈ ఛాయా చిత్రప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఎగ్జిబిషన్‌కు వచ్చే సోమవారం, మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో ఉచితంగా వీక్షించేందుకు తెరిచి ఉంటుందన్నారు. కావున ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఛాయా చిత్ర ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మనాయక్

ఓపెన్ డిగ్రీ, పీజీ అడ్మిషన్లకు 30 వరకు గడువు పెంపు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ డిగ్రీ, పీజీ అడ్మిషన్లకు ఈనెల 30 వరకు చివరి తేదీని పొడిగించినట్టు గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ డా.పి.రామ్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ రంజిత ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, ఒరిజినల్, జిరాక్స్‌లో పాటు అధ్యాయన కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. మొదటి సంవత్సరం 2వ సెమిస్టర్ పరీక్షలు అక్టోబర్ 28 నుంచి ప్రారంభం కానున్నట్టు పేర్కొన్నారు. హాల్ టికెట్స్‌ను వెబ్‌సైట్ ఘఘఘ.ఎటీఖశీజశీఅశ్రీఱఅవ ఱఅలో డౌన్‌లోడ్ చేసుకోవాలని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హల్ టికెట్స్‌తో పాటు ఏదైనా ఐడి ప్రూఫ్‌ను తీసుకురావాలని సంచించారు. మరింత సమాచారం సందేహాల కోసం ఈ ఫోన్ నెంబర్ 7382929612కు సంప్రదించాలని తెలిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ రెడ్డి



మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌రెడ్డి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన దిబ్బ అనిల్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, సంతాపాన్ని తెలిపారు. అలాగే అదే గ్రామానికి చెందిన శివరాత్రి స్వామి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సోమ దేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగాప్రసాద్, నాయకులు రామగౌడ్, దిబ్బ సుదర్శన్ తదితరులున్నారు.

టపాకాయల దుకాణాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

- నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ వెల్లడి



నవతెలంగాణ-కంఠేశ్వర్

దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణదారులు తప్పకుండా సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని నిజామాబాద్ ఇంచార్జీ సి.పి సింధు శర్మ శనివారం వెల్లడించారు. దీపావళి పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారి వారి సంబంధిత పోలీస్ డివిజినల్ అధికారి కార్యాలయం నుంచి దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని సూచించారు. దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజినల్ స్థాయి అధికారిని సంప్రదించాలని పేర్కొన్నారు. ఎవరైనా పోలీస్ డివిజినల్ స్థాయి అధికారి నుండి అనుమతిలేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పితే వారిపై ఎక్స్‌ప్లోజివ్ యాక్టు 1884, రూల్స్ 1933 సవరణ 2008 ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. టపాకాయల దుకాణాదారులు తప్పక నిబంధనలు పాటించాలని సూచించారు. టపాకాయల దుకాణాలు సంబందిత ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పాలని, ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికెట్ పొందపర్చాలని పేర్కొన్నారు. ఒక క్లస్టర్‌లో 50 షాపులకు మించవద్దని సూచించారు. జనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయవద్దని తెలిపారు. అదేవిధంగా కళ్యాణ మండపాలలో, సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పవద్దని, తాత్కాలిక టపాకాయల దుకాణాలలో ఫైర్‌కు సంబంధించిన జాగ్రత్తలు తప్పక పాటించేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచంచారు. ఈ దరఖాస్తు ఫారం పోలీస్ వెబ్సైట్ ఘఘఘ.అఱఓఖఎఖఎఙజూశీ-శ్రీఱఎవ.ఱఅలో ఆన్లైన్లో పొందుపర్చినట్టు తెలిపారు. దరఖాస్తు ఫారం డౌన్లోడ్ చేసుకొని, పూర్తి వివరాలతో సంబంధిత ఎ.సి.పి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలోని మారుతీనగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో గత 12 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన చంద్రశేఖర్, శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఘనంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు మాట్లాడుతూ.. 12 సంవత్సరాలుగా పాఠశాలలోని విద్యార్థులకు మంచి విద్యను అందించారన్నారు. ఉపాధ్యాయులు పొద్దుటూరి చంద్రశేఖర్‌రెడ్డి, సున్నం శ్రీనివాస్ బదిలీపై వెళ్లడం బాధను కలిగించిందని పేర్కొన్నారు. తమ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దినందుకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆంధ్రయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కొమ్ముల రజనీకాంత్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

చింతం గంగారాం సంతాప సభ



మాట్లాడుతున్న పుట్టినడిపి నాగన్న

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో చింతం గంగారాం సంతాప సభను శనివారం నిర్వహించినట్టు అఖిలభారత ప్రగతిశీల కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పుట్టినడిపి నాగన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాలురా మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన చింతం గంగారం తన మండలానికి కాకుండా, బోధన్ నియోజకవర్గంలోని నిరుపేదలకు అండగా నిలిచి అనేక సమస్యలను పరిష్కరించిన ఘనత ఆయనకే దక్కుతుందని నాగన్న పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించడానికి తన వంతు సహకారం అందించడమే కాకుండా ఇతర కులాలను దూషించిన వారిపై చర్యలు తీసుకునేంతవరకు పోరాటం చేశాడని తెలిపారు. ఆయన మరణం బోధన్ నియోజకవర్గనికే తీరని లోటని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పార్వతీ రాజేశ్వర్, మండల అధ్యక్షులు వడ్డేన్న, మండల ప్రధాన కార్యదర్శి నసీర్, పెద్దులు, మన్నె పోశెట్టి, సుదర్శన్‌గౌడ్, సిద్ధ పోశెట్టి, హమీద్, ముక్షికా, లక్ష్మణ్, బట్టల హైమద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించిన గిరిరాజ్ కళాశాల విద్యార్థులు



కాలేజీ నుంచి తరులుతున్న గిరిరాజ్ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు హైదరాబాద్ నగరంలోని బొల్లారంలో గల రాష్ట్రపతి నిలయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్, యువ టూరిజం, కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు శుక్ర వారం సందర్శించారు. ఈ సందర్శన యాత్రలో 100 మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్శన గురించి విద్యార్థులు ఎంతో సమాచారాన్ని తెలుసుకున్నారు. ప్రత్యేకంగా నిలయంలోని నాలేడ్జ్ పార్క్, సెంట్రల్ బిల్డింగ్, కిచెన్ టన్నెల్, హెర్బల్ పార్క్, రాక్ గార్డెన్స్ ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయని ఎంతో విలువైన సమాచారాన్ని తెలుసుకున్నామని, ఆహ్లాదకరమైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయని విద్యార్థులు, సిబ్బంది తెలిపారు. ఇంత మంచి అవకాశాన్ని కల్పించిన మా కళాశాల ప్రిన్సిపాల్, కమిషనర్‌కి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

స్లాట్ బుకింగ్ స్థలాన్ని పరిశీలించిన ఎంపీఓ


స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీఓ

నవతెలంగాణ-లింగంపేట్
మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ సమీపంలో స్లాట్ బుకింగ్ ప్లాట్స్ స్థలాన్ని ఎంపీఓ మలహరి శనివారం పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇంటి నిర్మాణం కొరకు స్లాట్ బుకింగ్ గతంలో చేసుకున్నారు. స్థలాలు కొన్నవారు సైతం స్లాట్ బుకింగ్ చేసుకున్నారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం గ్రామపంచాయతీ పరిధిలో ఎంతమంది స్లాట్ బుకింగ్ చేసుకున్నారో వారి స్థలాలను పరిశీలించినట్టు తెలిపారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ సిబ్బంది బట్ట సాయిలు ఉన్నారు.

రహదారిపై అనుమతిలేని కట్టడం


దుకాణ నిర్మాణాన్ని అడ్డుకున్న ప్రజలు

నవతెలంగాణ-పోతంగల్
మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ప్రక్కన ప్రభుత్వస్థలంలో ముఖ్య కూడలి నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజనవాడ, కల్లడిపో, స్మశాన వాటికలకు వెళ్లే దారిలో గత కొన్ని సంవత్సరాలుగా దుకాణం నడుస్తుంది. ప్రస్తుతం పునర్నిర్మాణం చేపడుతూ, మునుపటి కంటే ఎక్కువ స్థలంలో రోడ్డుపై నిర్మాణం చేయడానికి ప్రయత్నం చేస్తుండడంతో ప్రజలు అడ్డుకుని గ్రామ పంచాయతీ సెక్రటరీ చంద్రకాంత్‌కు తెలిపారు. అతను వెంటనే స్పందించి ఆపేశారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు, ప్రజలకు, వాహనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- **ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా**

నవతెలంగాణ-కామారెడ్డి/మద్నూర్
స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ని వెంటనే విడుదల చేయాలని తహసీల్దార్ కార్యాలయం ముందు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముధాం అరుణ్ మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేదని గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులని నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇప్పుడు వచ్చిన కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అంటూనే విద్యార్థులను మాత్రం నిర్లక్ష్యానికి గురిచేస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాక కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని దాని వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాహుల్, సమీర్, నితిన్, నవీన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.


కామారెడ్డి: ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



మద్నూర్‌లో..

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం

మద్నూర్ : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గత అరేండ్ల నుంచి ఫీజు రీయాంబర్స్ మెంట్స్, స్కాలర్‌షిప్ 6500 కోట్ల పైన పెండింగ్‌లో ఉన్నా వాటిని విడుదల చేయకపోవడం వాళ్ళ ప్రభుత్వం కళాశాలలో ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులు సర్టిఫికెట్ తీసుకోవాలి అంటే యాజమాన్యలు డబ్బులు కట్టి తీసుకెళండి అని చెప్తున్నారని తెలిపారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి ప్రతి సారి తీసుకెళ్తున్నామన్నారు. గత ప్రభుత్వాయం నుంచి ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అందుకే విద్యార్థులో ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు జి.సునీల్, మండల కార్యదర్శి సంగమేశ్వర్, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేపట్టాలి

- **జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే**


సీఎంను కలిసిన ఎమ్మెల్యే, తదితరులు

నవతెలంగాణ-మద్నూర్
వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిశారు. శనివారం ముఖ్యమంత్రికి పుష్ప గుచ్ఛం అందజేస్తూ జుక్కల్ నియోజకవర్గంలో గల సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధి పనుల చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరారు. కామారెడ్డి జిల్లాలోనే మొదటగా బిచ్కుంద ఐటిఐను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేసినందుకు ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతర్రాష్ట్ర లెండి ప్రాజెక్టును నాగమడుగు ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తి చేయాలని, జుక్కల్ అభివృద్ధి సమస్యలు విన్నవించగా సానుకూలంగా ముఖ్యమంత్రి స్పందించినందుకు ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.
ముఖ్యమంత్రి నివాసంలో ఏఐజి హాస్పిటల్స్ అధినేత అయిన డాక్టర్ నాగేశ్వరరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీ కాంతారావు ముఖ్యమంత్రిని శనివారం కలిశారు. వెనకబడ్డ జుక్కల్ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రిని కలుస్తుంటే అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకారం లభిస్తుందని ఆశలు జుక్కల్ నియోజకవర్గం ప్రజల్లో రేకెత్తిస్తున్నాయి.

చిన్నారికి సకాలంలో రక్తం అందజేత


రక్తదానం చేస్తున్న అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి
జిల్లా కేంద్రంలోని శిశురక్ష వైద్యశాలలో రక్తహీనతతో బాధపడుతున్న రెండు సంవత్సరాల చిన్నారి దీక్షిత (2) కి అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం అయింది. వారికి కావాల్సిన రక్తం కోసం రక్తనిధి కేంద్రాలలో సంప్రదించినప్పటికీ అందుబాటులో లేదు. వారి కుటుంబ సభ్యులు ఐవీఎఫ్ సేవాదని రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తనను సంప్రదించారు. వెంటనే స్పందించి వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్‌రెడ్డి సహకారంతో సకాలంలో బి నెగిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందన్నారు.

పోగొట్టుకున్న ఫోన్‌లు అందజేత



పోగొట్టుకున్న ఫోన్‌లను అందజేస్తున్న ఎస్సై రాజు

నవతెలంగాణ-కామారెడ్డి
దేవునిపల్లి పిఎస్ పరిధిలో గతంలో ఫోన్‌లు పోగొట్టుకొని దరఖాస్తు ఇవ్వగా సిఐఆర్‌ఆప్ ద్వారా వెతికిపెట్టి శనివారం ఫోన్లు బాధితులకు అప్పగించారని ఎస్సై రాజు అన్నారు. ఫోన్లు పోయినాయి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులైన దేవునిపల్లికి చెందిన చాకలి సాయమ్మ, మంగలి రాములు, తదితరులకు అందజేయడం జరిగిందన్నారు.

సిసి రోడ్ల నిర్మాణానికి స్థలం పరిశీలన


సిసి రోడ్ల స్థలం పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
మున్సిపల్ కేంద్రంలోని 8,9,10వ వార్డుల పరిధిలో సిసి రోడ్ల ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ శనివారం పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు వార్డులలో సిసి రోడ్లు వేయనున్నట్టు చైర్మన్ తెలిపారు. వర్షాకాలంలో తేలికపాటి వర్షాలకి రోడ్లన్నీ బురదమయం అవుతున్నాయని గమనించి మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వినోద్, కాంగ్రెస్ నాయకులు, శ్రీనివాస్, తిరుపతి, తదితరులు ఉన్నారు.

పోలీసు చట్టాలపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-మద్నూర్
పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణంలో పాఠశాల విద్యార్థులకు పోలీస్ శాఖ బిచ్కుంద సీఐ నరేష్, మద్నూర్ ఎస్సై విజయ్ కొండ పోలీసు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసులు, పాల్గొన్నారు.

పలు గ్రామ పంచాయతీ సెక్రెటరీల బదిలీలు

నవతెలంగాణ-పిట్లం
మండలంలోని పలు గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ సెక్రటరీలు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బదిలీ అయినట్లు ఎంపీడీవో కమలాకర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని పిట్లం గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న గ్రేడ్ 1 సెక్రటరీ యాదగిరి జుక్కల్ మండల కేంద్ర గ్రామ పంచాయతీకి బదిలీ కాగా ఆయన స్థానంలో విధులు నిర్వర్తిస్తున్న బలరాం విచ్చేయనున్నారు. కుర్తి గ్రామపంచాయతీలో గ్రేడ్ 4 సెక్రెటరీ వినోద్‌కుమార్ చిల్లర్గి గ్రామపంచాయతీ బదిలీ కాగా కుర్తి గ్రామపంచాయతీ గ్రేడ్ ఫోర్త్ సెక్రటరీ విజయ కుర్తి గ్రామపంచాయతీకి బదిలీపై రానున్నారు.
అన్నారం గ్రామ పంచాయతీ ఫోర్త్ సెక్రెటరీ సమద్ సిద్ధాపూర్‌కు బదిలీ కాగా సిద్దాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న గ్రేడ్ 4 సెక్రెటరీ ఉదయ్‌కుమార్ హస్నాపూర్ గ్రామ పంచాయతీకి బదిలీ అయ్యారు. హస్నాపూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ నారాగౌడ్ డోంగ్లి మండలం ధోతి గ్రామపంచాయతీ బదిలీ వెళ్లనున్నారని ఎంపీడీవో తెలిపారు. బదిలీలు అయినా పంచాయతీ సెక్రెటరీ తక్షణమే వారి పోస్టింగ్‌లో విధులు నిర్వర్తించాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఐఎంఏ మాజీ అధ్యక్షులకు ఘనంగా వీడ్కోలు

- **నూతన అధ్యక్షులుగా రాధా రమణ**

నవతెలంగాణ-కామారెడ్డి
ఐఎంఏ మాజీ అధ్యక్షులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి డాక్టర్ అరవింద గౌడ్ మాట్లాడుతూ.. మాజీ అధ్యక్షులు డాక్టర్ రమణ సేవలు అమోఘమైనవని ఏ చిన్న సమస్య వచ్చినా నేనున్నానంటూ స్పందించి ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేశారని, అందుకు ఆయనను అయ్యే తరఫు నుంచి ఘనంగా సన్మానిస్తున్నామన్నారు. అనంతరం ఐఎంఏలో అధ్యక్షుని పదవీకాలం సంవత్సరం ఉంటుందని, మిగతా సభ్యుల కాలం రెండు సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. రమణ సంవత్సర కాలంగా అధ్యక్షులు కొనసాగారని ప్రస్తుతం నూతన అధ్యక్షులుగా డాక్టర్ రాధా రమణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పవన్, సీనియర్ డాక్టర్లు డాక్టర్ రామలింగం, డాక్టర్ శ్యామ్, డాక్టర్ వెంకట్రాజం, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న పలువురు

జిల్లాస్థాయి జంగమ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలి

- **మండల జంగమ సంఘం సభ్యులు**

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
పట్టణ కేంద్రంలోని బిందర్ ఫంక్షన్‌హాల్లో నేడు ఉదయం 11 గంటలకు జిల్లాస్థాయి జంగమ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు మండల జంగమ సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర జంగమ సంఘం అధ్యక్షులు విశ్వేశ్వరయ్య హాజరవుతారన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీలలో మండల జిల్లా రాష్ట్ర స్థాయి టాపర్ విద్యార్థులకు, ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు, ఇటీవల ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దలు, యువకులు, విద్యార్థులు, మహిళలు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-భిక్కనూర్
ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మల్లయ్య (53) ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఈనెల 17న వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు మల్లయ్యను కామారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. శనివారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మృతి చెందినట్టు పోలీసుల తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సాయికుమార్ తెలిపారు.

అధైర్య పడొద్దు

- **సీఐ నరేష్, ఎస్సై విజయ కొండ**
- **మృతుడు కానిస్టేబుల్ మారుతీ భార్యకు పరామర్శ**


నిత్యావసర సరుకులను అందజేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-మద్నూర్
మండల కేంద్రానికి చెందిన మారుతి అనే కానిస్టేబుల్ మరణించడంతో బిచ్కుంద సిఐ నరేష్, మద్నూర్ ఎస్ఐ విజయ కొండ మతుడి భార్యను కలిసిన అధైర్య పడవద్దని ధైర్యాన్ని నింపారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాలు భాగంగా మృతుడి కుటుంబీకులను శనివారం పరామర్శించారు.

సమాచారం కోసం దరఖాస్తు


వినతిపత్రం అందజేస్తున్న ఆర్టీఏ జిల్లా ప్రతినిధులు

నవతెలంగాణ-భిక్కనూర్
పట్టణ కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం ఇవ్వాలని ఆర్టీఏ జిల్లా ప్రతినిధి రవీందర్ పంచాయతీ కార్యదర్శికి శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2018 నుంచి 2024 వరకు సిఎస్ఆర్ నిధులు ఎన్ని వచ్చాయో కంపెనీల వారీగా ఇవ్వాలని, సిఎస్ఆర్ నిధులు ఉపయోగం, టెండర్లు, కాంట్రాక్టర్ల వివరాలు, లైసెన్స్ పత్రాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా ముత్యాల పోచమ్మ బోనాల పండుగ


బోనాలతో ఆలయం చుట్టూ ఊరేగింపు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్
మండలంలోని వడ్లం గ్రామంలో ముత్యాల పోచమ్మ బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. గత సంవత్సరం ముత్యాల పోచమ్మ గుడి నిర్మించి విగ్రహ ప్రతిష్టాపన చేసి బోనాల పండుగను జరిపారు. ఒక సంవత్సరం పురస్కరించుకొని యధావిధిగా రెండవసారి జరుపుకున్నారు. గడపగడప నుంచి బోనాలతో డప్పుల చప్పుడుతో ఊరంతా తిరిగి నైవిద్యాలతో అమ్మవారిని పూజించి, గ్రామ ప్రజలంతా కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

విద్యుత్ శాఖ డీఈ, ఏఈలకు ఘన సన్మానం


డీఈ, ఏఈలను సన్మానిస్తున్న విద్యుత్తు సబ్ డివిజన్ ఆర్టిజన్లు

నవతెలంగాణ-కామారెడ్డి
జిల్లా మాచారెడ్డి సెక్షన్ విద్యుత్ కార్యాలయంలో, ట్రాన్స్‌ఫర్‌పై వచ్చి నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన డీఈ కళ్యాణ్ చక్రవర్తి, ఏఈ తిరుపతిరెడ్డిలను మాచారెడ్డి విద్యుత్తు సబ్ డివిజన్ ఆర్టిజన్లు శాలువ, పూలమాలతో ఘనంగా శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్ మాట్లాడుతూ.. ఆర్టిజన్ లందరూ కలిసి సన్మానించడం సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో సంస్థను అభివృద్ధి బాటలో ముందుకు నడపాలన్నారు. ఏఈ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఆర్టిజన్ సేఫ్టీ ప్రికాషన్స్ పాటిస్తూ, మీ మీ సబ్ స్టేషన్‌లలో మీయొక్క డ్యూటీలను సేఫ్టీగా చేయాలని సూచించారు. అటు ప్రజలతో, ఇటు అధికారులతో, మమేకమై, మనమందరం ఒక కుటుంబం లాగా సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఆర్టిజన్ యూనియన్, సీనియర్ అడ్వైజర్ నాంపల్లి, సునీల్, వెంకటేష్, సద్దిరాజిరెడ్డి, బి.రాజేందర్, కే.బాలేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక


ఎన్నికైన్న గ్రామ కమిటీ

నవతెలంగాణ-ఎడపల్లి
కాంగ్రెస్ పార్టీ అధిష్టాన మేరకు అలాగే, బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు ప్రొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి సూచన మేరకు మండల కేంద్రంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని పార్టీ నాయకులు ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రావుట్ల స్వామి గౌడ్, ఉపాధ్యక్షులుగా కటకం సాయన్న, ప్రధాన కార్యదర్శిగా మైదం ప్రతాపరెడ్డి, కార్యదర్శులు సుదర్శన్, కార్యవర్గ సభ్యులుగా ఐదేళ్ల నవీన్‌కుమార్, బండి మనోజ్ కుమార్, గంగాధర్, షేక్ మహబూబ్, బండారి అబీబ్, పల్లికొండ గోపి, శివరాం ప్రసాద్, యాసాడ రాజకుమార్, రత్నాకర్‌రెడ్డి, పరాన్, నియామకమైనటు కమిటీ అధ్యక్షులు రావుట్ల స్వామిగౌడ్ తెలిపారు.

బిచ్కుంద ఐటీఐకి దరఖాస్తుల ఆహ్వానం

- **తహసీల్దార్ వేణుగోపాల్**

నవతెలంగాణ-పిట్లం
కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము బిచ్కుంద మండలంలోని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లో 6 కొత్త ఐటిఐ కోర్సులకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ వేణుగోపాల్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పదవ తరగతి ఉత్తీర్ణత పొంది ఇంటర్ చదువు మానేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. నైపుణ్యములేని, సెమిస్కిల్డ్ ఉద్యోగాలకు ఆధునాతన నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి సువర్ణ అవకాశమన్నారు. ప్రఖ్యాత టాటా గ్రూప్ సహాయముతో ఈ కోర్సులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అందుకుగాను ప్లేస్ మెంట్‌లు పొందవచ్చునని ఆయన సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి అక్టోబర్ 30వ తేదీ గడువు ఉన్నట్టు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పదవ తరగతి సర్టిఫికెట్ టిసి, బోనఫైడ్, కుల ధ్రువీకరణ పత్రం, కార్డుతో కళాశాలకు హాజరు కాగలరని ఆయన సూచించారు.

నాటుకోళ్ళ మదర్ యూనిట్ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-డిచ్‌పల్లి



నాటుకోళ్ల యూనిట్‌ను ప్రారంభించిన పీడీ సాయగౌడ్

మండలంలోని ధర్మారం బీ గ్రామంలో మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా నాటు కోళ్ళ మదర్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డీఆర్‌డీవోడీఏ పీడీ సాయగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమంతో భాగంగా పెరటి కోళ్ళు (నాటుకోళ్ళు) పెంపకం యూనిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యూనిట్ ఏర్పాటు తర్వాత అనుసరించాల్సిన మెలకువలు, జాగ్రత్తలు పాటిస్తూ లబ్దిపొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి రవిందర్, ఎపిఎం రజితారెడ్డి, సిసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు విజయ్ విద్యార్థిని

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



విద్యార్థిని అభినందిస్తున్న అమృతలత

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ నెల 23 నుంచి 25 వరకు మూడు రోజుల పాటు జరిగాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పోటీదారులు ఈ పోటీలలో పాల్గొనగా విజయ్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న జునేరా హుస్సేన్ అండర్-17 బాలికల విభాగంలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించి మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిందని విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకులు డా.అమృతలత తెలిపారు.

అంగన్వాడీ టీచర్లకు, ఆశాలకు శిక్షణ



మాట్లాడుతున్న సిడిపిఓ స్వర్ణలత

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో డిచ్‌పల్లి ప్రాజెక్ట్ పరిధిలో గల మాక్లూర్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు, ఆశా కార్యకర్తలకు సూపర్వైజర్ సప్లమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రామ్ (పర్యవేక్షణతో కూడిన అనుబంధం పోషక ఆహారం)పై శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిచ్‌పల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ స్వర్ణలత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. పిల్లల్లో ఉన్న తీవ్ర పోషణ లోపాన్ని తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం మహిళా శిశుసంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ సమన్వయంతో ఈ శిక్షణ కార్యక్రమం చేపడుతుందని వివరించారు. పోషణ లోపంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. అలాగే అర్బిఎస్‌కె డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ.. తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలకు అంగన్వాడీ టీచర్, ఆశ ఇద్దరు కలిసి గృహ సందర్శన నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎచ్‌ఓ డా.వెంకటేశ్వర్లు, సూపర్వైజర్స్ మమత, వరలక్ష్మి జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాంబాబు, డిచ్‌పల్లి ప్రాజెక్ట్ పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రంజిత్, మండల అంగన్వాడీ టీచర్స్, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలోంచి బంగారు గొలుసు చోరీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్ ప్రాంతంలో ఇంట్లో చొరబడి వృద్ధురాలి మెడలో నుంచి గుర్తుతెలియని దుండగులు గొలుసును ఎత్తుకెళ్లారు. వినాయక్‌నగర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో గల ఓ ఇంట్లోకి ద్విచక్ర వాహనంపై వచ్చిన దుండగులు చొరబడ్డారు. వృద్ధురాలి మెడలో నుంచి బంగారు గొలుసును ఎత్తుకెళ్లారు.

మహిళలు సామాజికంగా, ఆర్థికంగా రాణించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా ముందుకు రాణించాలని సుకన్య సమృద్ధి యోజన పథకం, భేటీ పచావ్ బేటి పడావో, భృణ హత్యలను అరికట్టాలని బాలల పరిరక్షణ విభాగం నాగెల్లి బాబు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ జోత్స్నా దేవి, సూపర్వైజర్ బీక్ సింగ్ పేర్కొన్నారు. శనివారం ఇందల్‌వాయి మండలంలోని మెక్యనాయక్ తండా, చింత చెట్టు కింద తాండలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కులు, మహిళా సాధికారత కేంద్రం అవగాహనలో భాగంగా బాల్యవివాహాల అరికట్టడం, అనర్థాలపై, పిల్లల అక్రమ దత్తత తీసుకోవడం నేరమని, బాల కార్మికుల నిరోధం, తల్లిదండ్రులు లేని పిల్లలకు వసతి భోజనం సౌకర్యాలు ఐసిపిఎస్ సిబ్బంది కల్పిస్తారని వివరించారు. బాలల హక్కులకు ఎక్కడైనా భంగం వాటిల్లితే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనాథలైన మహిళలకు ఆశ్రయం కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం నుండి పుష్ప, స్వెటర్ హెూమ్ నుంచి అరుణ, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

'అండగా ఉంటాం'

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని దూస్‌గాం మాజీ ఎంపిటిసి నీరడి సత్యవతి కుమారుడు రామరాజును కాంగ్రెస్ నాయకులు శనివారం పరామర్శించారు. ఇటీవల గత కొన్నిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామరాజును మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, ఖిల్లా డిచ్‌పల్లి సహకార సొసైటీ చైర్మన్ రాంచందర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, తాజా మాజీ ఎంపీపీ నర్సయ్య, ఐడిసిఎంఎస్ డైరెక్టర్ న్యాస రాజేశ్వర్, పెద్దాల శ్రీనివాస్, డైరెక్టర్ బోక్క గంగాధర్, ఎ.శేఖర్‌గౌడ్‌తోపాటు తదితరులున్నారు.

అంతర్రాష్ట్ర తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా కొనసాగిస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. సరిహద్దు ప్రాంతాల చెక్‌పోస్టుల స్థితిగతులపై రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్టర్లు, రవాణా శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన నిఘా కొనసాగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఉమ్మడి తనిఖీ కేంద్రాల వద్ద ఇంకనూ ఏవైనా సదుపాయాలు అవసరం ఉన్నట్లయితే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, పొరుగున గల మహారాష్ట్రకు ఆనుకుని ఉన్న జిల్లాలోని సాలూరా, కందకుర్తి, పోతంగల్, ఖండ్‌గాం ప్రాంతాలలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు కొనసాగుతున్నాయని తెలిపారు. రవాణా, అటవీ, ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ, వాణిజ్య పన్నుల శాఖలు ఉమ్మడి చెక్‌పోస్టుల వద్ద సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయని అన్నారు. ప్రతి చెక్ పోస్టు వద్ద రెండు చొప్పున సీ.సీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా అనునిత్యం పకడ్బందీ పర్యవేక్షణ జరిపిస్తున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

గంగపుత్రులకు ఇచ్చే సబ్సిడీలో కోతలు పెట్టొద్దు

- గత ప్రభుత్వంలో గంగపుత్రుల జీవితాలలో వెలుగును నింపాం
- ఈ ప్రభుత్వం గంగపుత్రుల పొట్ట కొడుతోంది
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



బాల్కొండ: చేప పిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే



కమ్మర్‌పల్లిలో..

నవతెలంగాణ-బాల్కొండ/ కమ్మర్‌పల్లి

గంగపుత్రులకు ఇచ్చే సబ్సిడీలో కోతలు పెట్టొద్దని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. శనివారం శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్‌లో బాల్కొండ మండలం నాగపూర్ పాయింట్ వద్ద సబ్సిడీ చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంగపుత్రులు స్వతంగా చేపపిల్లలు కొనలేక దళారుల దగ్గర చేపలు తీసుకొని పెంచి మళ్ళీవాళ్ళకే ఇవ్వాల్సిన పరిస్థితి ఒకప్పుడు ఉండేదని, గంగపుత్రులు దళారుల చేతిలో మోసపోకూడదు.. వారి చేపల మీద వారికే హక్కు ఉండాలనే ఉద్దేశ్యంతో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గంగపుత్రులను ఆర్థికంగా పరిపుష్టం చేయడానికి ఈ వినూత్నమైన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. ఇలాంటి కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదని తెలిపారు. గత ప్రభుత్వంలో గంగపుత్రులకు చేప పిల్లలు, రొయ్య పిల్లలు చెరువుల్లో, రిజర్వాయర్లలో వేయడానికి ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. కేసీఆర్ తీసుకున్న ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఎందరో గంగపుత్రుల కుటుంబాల్లో వెలుగులు నింపిందని అన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించినా.. గత ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లల కంటే ఈ సంవత్సరం సగానికి తగ్గించారని తెలిపారు. గంగపుత్రుల్లో పెద్దపెద్ద వ్యాపారాలు చేసేవారు ఉండరని, వృత్తిమీదనే ఆధారపడి జీవించే వారున్నారని తెలిపారు. వారికి 1 రూపాయి చేపపిల్ల పంపిణీ చేస్తే దాన్ని వంద రూపాయలు చేసే పనితనం గంగపుత్రులకు ఉందని అన్నారు. చిన్న వృత్తి చేసుకునే గంగపుత్రులకు ఇచ్చే సబ్సిడీ చేప పిల్లల్లో కోతలు పెట్టి ఖజానా మిగిల్చుకునే పని చేయవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

ఎరువుల గోదాం నిర్మాణాలకు శంకుస్థాపన

కమ్మర్‌పల్లి: మండలంలోని కమ్మర్‌పల్లి, కోన సముందర్ గ్రామాల్లో సింగిల్ విండోల పరిధిలో ఎరువుల గోదాముల నిర్మాణానికి రాష్ట్ర మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ మేరకు ఆయన రెండు గ్రామాల్లో భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొని శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ తన ఎంపీ లాండ్స్ నుంచి రూ.10 లక్షల చొప్పున కేటాయించిన నిధులతో కమ్మర్‌పల్లి, కోనాసముందర్ సింగిల్ విండో కార్యాలయాల పరిధిలో ఎరువుల గోదాం నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కమ్మర్‌పల్లి గోదాం నిర్మాణం కొరకు రూ.25లక్షలు మంజూరు కాగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందన్నారు. రాజ్యసభ సభ్యులు ఎంపీ సంతోష్‌ను రిక్వెస్ట్ చేయగా తన ఎంపీ నిధుల నుండి కమ్మర్‌పల్లి, కోనసముందర్ గోదాం నిర్మాణాల కొరకు రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించారన్నారు. ఎరువుల గోదాముల నిర్మాణానికి నిధులు అందించిన ఎంపీ సంతోష్ కుమార్‌కు మండల రైతుల పక్షాన ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ రమేష్, డిసిసిబి డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్‌చైర్మన్ సుంకెట బుచ్చన్న, సింగిల్ విండో చైర్మన్లు రేగుంట దేవేందర్, సామ బాపురెడ్డి, కుంట ప్రతాప్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల రాజన్న, డైరెక్టర్లు రేంజర్ల మహేందర్, నందగిరి వెంకటేష్, తీగల హరీష్, బద్దం రాజశేఖర్, సామా నరేష్, రవీందర్, పంచాయతీరాజ్ ఏఈ మేఘన, బిఆర్ఎస్ నాయకులు పెరుమండ్ల రాజా గౌడ్, బద్దం చిన్నారెడ్డి, బద్దం రాజేశ్వర్, మైలారం సుధాకర్, గడ్డం స్వామి, సుంకరి మురళి, కమ్మర్ పల్లి పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, సింగిల్ విండో కార్యదర్శి శంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

- మండల అరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్



మాట్లాడుతున్న అరోగ్య విస్తరణ అధికారి వై. శంకర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పాఠశాల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూడాలని మండల అరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ అన్నారు. శనివారం జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ధర్మారం బీ గ్రామంలో గల తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ బాలుర పాఠశాల, కళాశాల, సుద్దపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో ఇందల్‌వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై శంకర్, ప్రిన్సిపాల్ టి.నళిని అవగాహన కల్పించారు. పాఠశాలలో ఎవరైనా జ్వరంతో బాధపడితే వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. జ్వరం తీవ్రత ఎక్కువగా ఉన్నట్లయితే దగ్గరలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం డిచ్‌పల్లికి రావాలని ప్రిన్సిపాల్ తెలిపారు. దోమల నివారణ కోసం పిల్లలుండే హాస్టల్లోపల రూములలో పైరిత్రిమును స్ప్రే చేశారు. పాఠశాల చుట్టుపక్కల నీటి నిల్వ గల ప్రాంతాలలో దోమ లార్వా నివారణ కొరకు టేమోఫాస్‌ను స్ప్రే చేయించారు. విద్యార్థులకు దోమ ద్వారా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యం. స్వప్న, వనిత, డాక్టర్స్ స్వప్న, వెంకటరెడ్డి, మరేవ్ సుల్తానా, గంగుబాయి, ప్రిన్సిపాల్ రణవీర్‌రెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు రాజేందర్, దేవపాల, ఆరోగ్య కార్యకర్తలు సావిత్రి, మహాలక్ష్మి, ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కేటిఎస్‌లో యెల్లో డే

నవతెలంగాణ-బాల్కొండ



యెల్లో రంగు దుస్తుల్లో విద్యార్థులు

మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శనివారం యెల్లో డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు యెల్లో దుస్తులు ధరించి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా యెల్లో కలర్ కలిగి ఉన్న అరటి పండ్లు, నిమ్మ పండ్లు, జామ పండ్లు, బొప్పాయి పండ్లు వాటితో పాటు పువ్వులను తీసుకువచ్చి ప్రదర్శించారు. పసుపు రంగు పిల్లలకు ఆనందం, శక్తి, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు భానుచందర్, ఆకుల లక్ష్మణ్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కార్తన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్లాట్ల రెగ్యులరైజ్ కోసం అవకాశం

- నుడా చైర్మన్ కేశ వేణు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ కోసం 2020 సంవత్సరంలో నిర్దేశిత ఫీజు చెల్లించిన ప్లాట్ల యజమానులకు ప్లాట్ల రెగ్యులరైజ్ కోసం ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు నుడా చైర్మన్ కేశ వేణు శనివారం తెలిపారు. మొత్తం 4511 మంది ప్లాట్ల యజమానులకు ఈ అవకాశం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మహిళా సంఘాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య



మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మహిళా సంఘాల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా పాలేపు నర్సయ్య, సుంకెట బుచ్చన్నకు మండల మహిళా సమాఖ్య, ఐకెపిల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రోజా రాణి అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య మాట్లాడుతూ మహిళా సంఘాలతో, ఐకెపి సిబ్బందితో తనకు ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. మహిళా సంఘాల సంక్షేమానికి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తమ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. నియోజకవర్గ ఇంచార్జి సునీల్‌రెడ్డి ఆశీర్వాదంతోనే తాను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించబడ్డామని వారికి జీవిత కాలం రుణపడి ఉంటానని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో స్థానిక ఏపిఎం కుంట గంగారెడ్డి, సిబ్బందితో కలిసి విస్తృతంగా పాల్గొన్న సందర్భాన్ని గుర్తుచేసు కున్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ సౌకర్యం, సిలిండర్లను ఐదు వందలకే ఇవ్వడం వంటి వాటితోపాటు మహిళా సంఘాలకు రెండు లక్షల వరకు ఉచితంగా రుణబీమా సౌకర్యం తమ ప్రభుత్వం కల్పించిందన్నారు. వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా విధేయతతో ఉన్న తమకు రాష్ట్ర ప్రభుత్వం, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ రెడ్డి మార్కెట్ కమిటీ పదవులను కట్టబెట్టారని, వారికి రుణపడి ఉంటామన్నారు. మండల ఏపిఎం కుంట గంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో పాలెపు నర్సయ్యతో కలిసి పనిచేసిన సందర్భాన్ని, స్థానికంగా తెలంగాణ ఉద్యమాన్ని నర్సయ్య తన భుజాలపై వేసుకొని నడిపించారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఐకెపి డిపిఎం నూకల శ్రీనివాస్, సిసిలు రవికుమార్, వర్షం శ్రీనివాస్, నవీన్, భాగ్యలక్ష్మి, పీరియా, అన్ని గ్రామాల మహిళా ప్రతినిధులు, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూనియర్ ఖోఖో పోటీలకు ఎంపికైన మామిడిపల్లి పాఠశాల విద్యార్థిని

నవతెలంగాణ-ఆర్మూర్



ఈ నెల 28,29,30 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ ఖోఖో పోటీలకు పట్టణంలోని మామిడిపల్లి పాఠశాల క్రీడాకారిణి లావణ్య ఎంపికైనట్లు హెడ్‌మాస్టర్ రవీందర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా క్రీడకారిణిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పీఈటీ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ



కోటగిరి: టీకాలు వేస్తున్న పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/కోటగిరి

మండలంలోని పుప్పాలపల్లి గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను శనివారం వేసినట్టు మండల జూనియర్ పశు వైద్యాధికారి శశికళ తెలిపారు. గ్రామంలో 600 గేదెలకు, 148 ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది అనిల్, గోపాలమిత్ర రాజ్‌కుమార్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పశువైద్యులు డాక్టర్ సురేష్ ఆధర్వంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నివారణకు పశువులకు ఉచితంగా గాలికుంటు టీకాలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు నగేష్, వైద్య సిబ్బంది సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీలో ఇంటర్ కాలేజ్ మెన్స్ కబడ్డీ సెలక్షన్స్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మెన్స్ కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ టి.యాదగిరి రావు ఆదేశాల మేరకు తెలంగాణ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ కబడ్డీ మెన్ సెలెక్షన్స్ శనివారం యూనివర్సిటీ క్రీడా మైదానంలో నిర్వహించామని వర్సిటీ డైరెక్టర్ స్పోర్ట్స్ డా.జి.బాలకిషన్ తెలిపారు. ఈ సెలెక్షన్స్‌కు ఉమ్మడి జిల్లా నుంచి దాదాపు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో నుంచి క్రీడా నైపుణ్యం కలిగిన క్రీడాకారులు సందీప్ ఎస్ఆర్‌కె బాన్సువాడ, ఆకాష్, గోవింద్, శివ, మనోహిత్, నర్సింహ మోహిత్ యూనివర్సిటీ కాలేజీ, సిద్దార్థ, నరేష్, నరేష్ గిరిరాజ్ కాలేజీ, శివ బాన్సువాడ, సందీప్ జీడిసి కామారెడ్డి, అభిలాష్ మోర్తాడ్, కార్తీక్ ఎస్-ఎస్ఆర్, సాయికుమార్ జీడీసి ధర్పల్లి విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ ఎంపికైన వర్సిటీ కబడ్డీ టీం చెన్నైలో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ టోర్నమెంట్‌లో 29 నుంచి 04 నవంబర్ వరకు జరుగు టోర్నీలో పాల్గొంటుందని ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి.ఆర్.నేత తెలిపారు. ఈ సెలెక్షన్స్‌లో జీజీ కళాశాల, వివిధ కళాశాలల పి.డీలు డాక్టర్ బాలమణి, డాక్టర్ కుమారస్వామి, ప్రశాంత్, బుచ్చన్న, వివిధ కళాశాలల ఇంచార్జిలు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నీ ప్రారంభానికి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ ఆరతి, డైరెక్టర్ (పిఆర్‌ఓ) డా.ఎ.పున్నయ్య, చీఫ్‌వార్డెన్ డా.ఐలేని మహేందర్ తదితరులు పాల్గొననున్నారు.

సామాజిక సేవలో భాగంగా డాక్టరేట్ అందుకున్న బట్టాపూర్ వాసి



డాక్టరేట్ అందుకుంటున్న సామంత్‌రెడ్డి

నవతెలంగాణ-ఏర్గట్ల

ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ వారు బెంగుళూరులో శనివారం నిర్వహించిన డాక్టరేట్ అవార్డ్ కార్యక్రమంలో భాగంగా, సోషల్ జస్టీస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిజామాబాద్ జిల్లా డైరెక్టర్, బట్టాపూర్ గ్రామవాసి కట్కం సామంత్‌రెడ్డికి డాక్టరేట్ దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హ్యూమన్ రైట్స్ డైరెక్టర్‌గా సమాజంలో ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి తనకు డాక్టరేట్ ఇవ్వడం ఆనందంగా ఉందని, ఈ సందర్భంగా జాతీయ హ్యూమన్ రైట్స్ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్‌కు, సౌత్ ఇండియా చైర్మన్ హనుమగౌడ్‌కు, జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ అవార్డ్ నాకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.

బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న బ్యాడ్మింటన్ అకాడమీలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పట్టణ ప్రజలకు, పోలీసులకు సంబంధించి బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభించినట్టు సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఇందులో మొత్తం 52 టీములు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలం పరిధిలోని సబ్దల్‌పూర్ గ్రామానికి చెందిన సుమారు 20 మంది ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామస్తులు గ్రామ రెవెన్యూ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి సంపూర్ణంగా మద్దతు తెలుపుతామని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, తిమ్మారెడీ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, సబదల్పూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల బంద్ పాటింపు



అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న హిందూ సంఘ నాయకులు

నవతెలంగాణ-కోటగిరి/నాగిరెడ్డిపేట్

హైదరాబాదులోని ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందుతులను ఉరితీయాలని డిమాండ్ చేస్తూ పలు సంఘాలు గ్రామాల బంద్‌కు పిలుపునిచ్చారు. శనివారం కోటగిరితో పాటు, నాగిరెడ్డిపేట్‌లో బంద్ చేపట్టారు. కోటగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, నవీన్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ విధులపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ రాములు ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీసుల విధుల గురించి అవగాహన కల్పించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి, పోలీసులు ఉపయోగించే ఆయుధాలను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

రెండు గ్రామాల మధ్య రోడ్డు తొలగింపు

- ఆందోళన చెందుతున్న ప్రయాణికులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అమర్ల బండ-తాడ్వాయి మండలంలోని కన్‌కల్ గ్రామాల మధ్య గల ఆర్‌అండ్‌బి రోడ్డును ఏర్పాటు చేశారు. ఈ రోడ్డు మండలంలోని 44వ జాతీయ రహదారి నుంచి ధర్మారావుపేట గ్రామం నుంచి అమర్ల బండ గ్రామం మీదుగా తాడ్వాయి మండలంలోని కన్ కల్ గ్రామాల మీదుగా ఎల్లారెడ్డి రోడ్డుకు ఆనుకొని రోడ్డును నిర్మించారు. ఈ రెండు గ్రామాల మధ్య రోడ్డు ను తొలగించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కన్ కల్ గ్రామానికి చెందిన ఒక రైతు రోడ్డు నిర్మాణంలో భూమి కోల్పోయాడు. ఆయనకు డబ్బులు రాకపోవడంతో రెండు మూడు రోజుల క్రితం రోడ్డును ట్రాక్టర్‌తో దున్ని తొలగించారు. రాత్రివేళ ఆ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు ఒక్కసారి అవాక్కైయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ రోడ్డును బాగు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వరి కొనుగోలు సన్నాహక సమావేశం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి సొసైటీ నందు సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి అధ్యక్షతన వరి కొనుగోలు సన్నాహక సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి అవగాహన కల్పించడానికి జిల్లా సాహకార అధికారి రామ్మోహన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సిబ్బందితో మాట్లాడారు. కొనుగోలు ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ఈసారి సన్న రకాలకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తున్న సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లో సన్నం వడ్లల్లో దొడ్డువడ్లు కల్వకుండ చూసుకోవాలని ఏఈవో, ఏవో ధ్రువీకరించిన వాటిని తూకం వేసి మిల్లుకు పంపించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి, మానిటరింగ్ ఆఫీసర్ సాయిలు, సూపరింటెండెంట్ ప్రశాంత్, సీఈవో బైరయ్య, వైస్ చైర్మన్ పశుపతి, డైరెక్టర్లు నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గోకుల్ తాండ సమస్యలపై ఎమ్మెల్యే సానుకూల స్పందన

నవతెలంగాణ-రామారెడ్డి

గోకుల్ తాండ గ్రామ సమస్యలపై గ్రామ కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులో ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లినట్టు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ నాయక్ శనివారం తెలిపారు. గ్రామంలో ఇండ్లపై నుంచి విద్యుత్ తీగలను తొలగించాలని, ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడను నిర్మించాలని కోరారు. గోకుల్ తాండ-2 గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తాండ కాంగ్రెస్ నాయకులు బి.రమేష్, ఎం.శంకర్, కేహెచ్.రవి, కే.నారాయణ, బి.రవి, తదితరులు పాల్గొన్నారు.

28 నుంచి తపాలాశాఖ ఆధ్వర్యంలో అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని తపాల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 28 నుంచి వచ్చే నెల రెండవ తేదీ వరకు విజిలెన్స్ అవేర్‌నెస్ కార్యక్రమ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని పోస్టు మాస్టర్ కిషన్ నాయక్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 28న సమగ్ర ప్రతిజ్ఞ, 29న బ్యానర్లు, పోస్టల్ ప్రదర్శన, 30న ఉద్యోగుల కోసం డిబేట్లు క్విజ్ తదితర కార్యక్రమాలు, 31న అవినీతి వ్యతిరేక కార్యకలాపాలపై కార్యక్రమం, నవంబర్ 1న అవగాహన గ్రామసభల నిర్వహణ, నవంబర్ 2న సాంకేతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలను అందరూ విజయవంతం చేయాలని కోరారు.

అనుమతి లేకుండా ఫోటోలు తీసిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌లో గల జీనత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వాహకుల అనుమతి లేకుండా ఫోటోలు తీసిన సాయికుమార్ అనే వ్యక్తిపై నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 25వ తేదీన రాత్రి సమయంలో జరిగిన ఫంక్షన్‌లో ఎలాంటి అనుమతి లేకుండా వచ్చిన సాయికుమార్ అనే వ్యక్తి ఫంక్షన్ హాల్‌లో తన సెల్ ఫోన్‌లో ఫోటోలను, వీడియోలను తీస్తుండగా, అక్కడే క్యాటరింగ్ చేసే ఖలీల్ అనే వ్యక్తి అలా ఫోటోలు, వీడియోలు తీయవద్దు అని అన్నందుకు అతనితో గొడవ పెట్టుకొన్నాడు. ఖలీల్‌ను చేతి కడియంతో మొఖముపై కొట్టి గాయపర్చినట్లు తెలిపారు. విషయం తెలిసిన పెట్రోలింగ్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సాయికుమార్ మాట్లాడుతుండగా.. పోలీసులతో కూడా దురుసుగా ప్రవర్తించి పోలీసు విధులకు ఆటంక పరిచినట్లు సీఐ తెలిపారు. పెళ్ళి రిసెప్షన్‌లో జరిగిన ఘటనపై, పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన సాయి కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పేకాట స్థావరంపై దాడులు

- రూ.6,130 నగదు స్వాధీనం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామ శివారులో పేకాటాడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు శనివారం పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనున్న రూ.6,130 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఈ.సాయన్న తెలిపారు. పేకాటాడుతున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

నిర్లక్ష్యం తగదు..
పకడ్బందీగా విధులు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-మద్నూర్

ప్రభుత్వ శాఖల అధికారులు తమ విధుల్లో నిర్లక్ష్యం చేయవద్దని పకడ్బందీగా విధులు నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ అశిష్ సాంగ్వాన్ వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. శనివారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల సందర్శించి తనిఖీ చేపట్టారు. అనంతరం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రభుత్వ ఆస్పత్రినిని సందర్శించి దవఖానాలు, వైద్యులు, వైద్య సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఆ తర్వాత మన రాష్ట్ర సరిహద్దు అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను సందర్శించి తనిఖీ నిర్వహించారు. రాష్ట్ర సరిహద్దులో నిఘా కట్టుదిట్టం చేయాలని సరిహద్దు చెక్‌పోస్టు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మద్నూర్ తహసీల్దార్ ఎండి ముజీబ్, ఆర్ఐ శంకర్, ఇన్చార్జి ఎంపీడీవో మండల పంచాయతీ అధికారి వెంకట నరసయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఆస్పత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ అశిష్ సాంగ్వాన్

ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

- వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్
- ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ

నవతెలంగాణ-దోమకొండ

ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు మెరుగైనా వైద్యం అందించాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటిస్తు, ఎల్లప్పుడూ రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆస్పత్రిలోని ఇన్ పెషేంట్ విభాగంలో వైద్యం ఎలా అందిస్తున్నారో రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతులు సౌకర్యాలు బాగున్నాయని, సిబ్బందికి తగు సూచనలు అందించారు. అనంతరం రాష్ట్ర వైద్య కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ విజయలక్ష్మిలను మాజీ జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్, నాయకులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి విజయలక్ష్మి, వైద్యులు వైద్వవి, శ్రీవాణి, దివ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, ఆస్పత్రి సిబ్బంది, పాల్గొన్నారు.



రోగులతో మాట్లాడుతున్న వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

నవతెలంగాణ-భిక్కనూర్

రైతులు పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోనాయన మాట్లాడుతూ.. రైతులు పంట కోతలు ప్రారంభించి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు పండించిన పంటలను కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ధాన్యాన్ని రైతులు రోడ్డుపై ఆరబెడుతూ ధాన్యం కొనుగోలు చేయకపోవడం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లేనిచో రైతుల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామేశ్వర్‌పల్లి సొసైటీ చైర్మన్ నాగర్తి భూమిరెడ్డి, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, అంతంపల్లి సొసైటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యాదగిరి, మాజీ ఎంపీటీసీ సాయిరెడ్డి, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, వంగేటి చిన్నా నర్సారెడ్డి, రవీందర్ రెడ్డి, రాజయ్య, రవి, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

యథేచ్ఛగా లింగనిర్ధారణ పరీక్షలు

- రెండోసారి పట్టుబడ్డ ఇట్టం సిద్ధరాములు

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలో గతంలో కౌసల్య ఆసుపత్రిలో ఇట్టం సిద్ధరాములు అనే వ్యక్తి లింగా నిర్ధారణ పరీక్షలు చేస్తుండగా ప్రభుత్వ వైద్యాధికారులు పట్టుకొని ఆస్పత్రిని సీజ్ చేశారు. అనంతరం ఆయన ఇతర చోట్ల లింగ నిర్ధారణ చేస్తున్నారని అనుమానంతో అధికారులు ఆయనపై హెల్త్ ఆఫీసర్లు, పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. శనివారం పట్టణంలోని అశోక్‌నగర్ రైల్వే గేట్ వద్ద ఓ కారులో లింగ నిర్ధారణ చేసే సోనోగ్రఫీ యంత్రం ఉన్నట్టు సమాచారంతో పోలీసులు, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కారును తనిఖీ చేయగా కారులో లింగ నిర్ధారణ యంత్రం లభించింది. దాంతో ఇట్టం సిద్ధరాములను విచారించగా అశోక్‌నగర్ కాలనీలోని తన ఇంటికి తీసుకెళ్తా అన్నానని చెప్పడంతో అతని ఇంటికి వెళ్లి తనిఖీ చేయగా మరో యంత్రం లభించింది. రెండు లింగ నిర్ధారణ చేసే యంత్రాలను పోలీసులు, డిస్టిక్ హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇట్టం సిద్ధరాములకు నోటీసు జారీ చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాఖపరమైన చర్యలు తీసుకుంటామని డిస్టిక్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ వెల్లడించినట్టు సమాచారం. ఈ విషయంపై జిల్లా ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్‌కు ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.



లింగనిర్ధారణ యంత్రాన్ని పట్టుకున్న పోలీసులు



అభినందనలు తెలియజేస్తున్న సీఐ

ఉషు క్రీడాకారునికి ఘన స్వాగతం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అంతర్జాతీయ ఉషు అండర్-12 ఈ నెల 12 నుంచి 17 వరకు యూరప్‌లోని జార్జియాలో నిర్వహించిన పోటీల్లో సత్తా చాటి జిల్లాకు విచ్చేసిన క్రీడాకారుడు సాయి దీక్షిత్‌కు క్రీడాభిమానులు శుక్రవారం ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగర సీఐ శ్రీనివాస రాజు సాయి దీక్షిత్‌ను, కోచ్‌ను అభినందించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

నేడు ఎలక్ట్రానిక్స్ షోరూం ప్రారంభం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో నేడు హజరి ఎలక్ట్రానిక్స్ షోరూం ప్రారంభించనున్నట్టు యజమాని ఆనంద్ హజరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌జీ కంపెనీకి చెందిన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులతో ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద షోరూం ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. పట్టణంలోని మహాలక్ష్మి రోడ్‌లో గల ఐసీసీఐ బ్యాంక్ ఎదురుగా షోరూంను ప్రారంభించనున్నట్టు తెలిపారు. వినియోగదారులు తమ షోరూంను విజిట్ చేసి ఆదరించాలని కోరారు.

తహసీల్దార్ కార్యాలయం అకస్మిక తనిఖీ

- అధికారుల పనితీరు పట్ల సబ్ కలెక్టర్ సంతృప్తి వ్యక్తం

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం సాయంత్రం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయంలో ఉన్న పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ధరణి గదిలోకి వెళ్లి ప్రస్తుతం వరకు రైతులు కొనుగోలు చేసిన భూములపై, అలాగే అసైన్డ్ భూములకు సంబంధించిన పలు అంశాలను ఆయన పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయ అధికారుల పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ అనూష, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్, కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

రేపటినుంచి మార్కెట్ కమిటీకి దీపావళి సెలవులు

- నవంబర్ 4న తిరిగి ప్రారంభం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ది నిజామాబాద్ మర్చంట్స్ అసోసియేషన్ వారి కోరిక మేరకు శ్రద్ధానంద్ గంజ్‌లోని మార్కెట్ యార్డ్‌కు దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 28 నుంచి నవంబర్ 03 వరకు వ్యాపారలావాదేవీలు జరుపబడవని, అందుకు రైతులు ఎవరు కూడా ఈ సెలవు దినాలలో మార్కెట్ యార్డ్‌కు సరుకులు తీసుకురావొద్దని వ్యవసాయ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ ఎస్ అపర్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 4 నుంచి నూతన వ్యాపార లావాదేవీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఇందుకుగానూ రైతులు సహకరించాలని కోరారు.

యూనివర్సిటీ అభివృద్ధికి సహకరిస్తాం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

యూనివర్సిటీ అభివృద్ధికి సహకరిస్తామని తెలంగాణ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పంచరెడ్డి చరణ్ అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ యాదగిరి రావును శనివారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పంచరెడ్డి చరణ్ మాట్లాడుతూ గత కొన్నేండ్లుగా యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను వైస్‌ఛాన్స్‌లర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. నూతనంగా బాలికల వసతిగృహం నిర్మించాలని, యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని, స్పోర్ట్స్ బోర్డ్‌ను ఏర్పాటు చేయాలని, నూతన కోర్సులను ప్రవేశ పెట్టడంతో పాటు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను కూడా ప్రారంభించాలని, యూనివర్సిటీలో వివిధ శాఖలలో బోధన, బోధనేతర సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుందని దానిపై దృష్టి సారించాలని, పరిశోధన విద్యార్థులకు ప్రత్యేక వసతిగృహం నిర్మించాలని, న్యాక్ గుర్తింపు కోసం యూనివర్సిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని దానికి తెలంగాణ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం తరపున కావలసిన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వైస్ ఛాన్సలర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి, తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామావత్ లాల్‌సింగ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ బకాయిలు చెల్లించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ కార్మికులకు 2021 పీఆర్సీ బకాయిలు చెల్లించని అధికారులపై చర్యలు తీసుకోవాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బిఎల్‌టియు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు 2021లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సి బకాయిలను మున్సిపల్ కార్మికులకు ఇంతవరకు ఇవ్వకపోవడంపై పట్టణ మున్సిపాలిటీపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అన్ని రకాల కార్మికులకంటే మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులే అత్యంత శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమది ప్రజా ప్రభుత్వమని చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఆలోపు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, ఆర్మూర్ మున్సిపల్ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, పాండు, బి.రాజన్న, అక్షయ్, ఓ.యాదగిరి, చెరుకు గంగు, సుశీల, చెరుకు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బోనస్ ఎగవేతకేనా ధాన్యం కొనుగోలు జాప్యం..?

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బోనస్ ఎగవేతకేనా ధాన్యం కొనుగోలు జాప్యమని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వరి కోతలు నెల రోజుల నుంచి ప్రారంభించినా.. జిల్లాలో రైతులు కోసిన పంట ధాన్యాన్ని కళ్లల్లో ఆరబోసుకొని ఎదురుచూస్తున్న ప్రభుత్వం మాత్రం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించలేదన్నారు. ప్రారంభించిన కేంద్రాలలో ఒక్క గింజ కూడ కొనుగోలు చేపట్టడం లేదన్నారు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని లేకుంటే రాబోయే రోజుల్లో రైతాంగంతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవస్వామి, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జెపిపి గంగాధర్, జిల్లా నాయకులు బి.గంగాధర్, బి.బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

29న వాహనాల వేలం

నవతెలంగాణ-ఆర్మూర్

గత కొన్ని సంవత్సరాలుగా రవాణా శాఖ అధికారులు సీజ్ చేసి వివిధ చోట్ల ఉంచిన వాహనాలకు.. నోటీసులు పంపినా వాటి ఓనర్లు, ఎవరూ కూడా సంప్రదించనందున ఆ వాహనాలకు పై అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 29న వేలం వేయనున్నట్లు మోటార్ వాహన తనిఖీ అధికారి గుర్రం వివేకానందరెడ్డి శనివారం తెలిపారు. ఇందులో ఆటోలు, రోడ్డు రోలర్, మినీ గూడ్స్ వాహనాలు, గూడ్సు వాహనాలు, బొలెరోలు, స్కూలు బస్సులు, మోటార్ సైకిల్ తదితర వాహనాలు ఆర్మూర్ బస్‌స్టాండ్‌లో, నందిపేట్, మోర్తాడ్, ముప్కాల్, బాల్కొండ పోలీస్‌స్టేషన్లు, వివిధ పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాలకు ఈనెల 29న "యాస్ ఇస్ వేర్ ఇస్" ఎక్కడ ఉన్నవి అక్కడ పద్ధతిలో వేలం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆసక్తి కలవారు ధరావతు చెల్లించి ఈ వేలంపాటలో పాల్గొనవలసిందిగా సూచించారు. వేలంపాట పట్టణ వాహన తనిఖీ అధికారి కార్యాలయం ఎంజె కాలనీ యూనిట్ ఆఫీస్‌లో మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-ఎడపల్లి



ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధురాలు మృతిచెందింది. ఈ ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అంబటి నాగమణి (56) కాలకృత్యాల కోసం వెళ్లి రాత్రి వరకు ఇంటికి రాలేదు. శనివారం ఉదయం గ్రామంలో చుట్టూ వెతకగా పెద్ద చెరువులో శవం లభ్యమైంది. మృతురాలి కొడుకు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NIZAMABAD
ABR No. 198 of 2024

Between:-
M/s.Mahija Chit Fund (Indur) Pvt. Ltd., Nizamabad represented by its Foreman Mr.B.Komaraiah
..Disputant

And

Sriram Sudharshan and others
..Opponents

To,
Up.3: Kammari Sujith S/o. Narayana, aged about 31 years, Occ: Service, Sorting Asst, 0/o. SRO R.M.S "Z" Division, Nizamabad. Cell: 6304946693.
Opp.4: Godisela Gopi S/o.Mallaiah, aged about 43 years, Occ: Service, Public Health Worker, O/o Municipal Corporation, Nizamabad. Cell:9440054058.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on **06.11.2024 at 11.00 A.M.** You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits/Arbitrator //
Sd/-
Deputy Registrar of Chits/Arbitrator, Kavitha Complex, Nizamabad

నవతెలంగాణ



కదంతొక్కిన ఎర్రదండు



సీతారాం ఏచూరిపై రాసిన పాటను అందజేస్తున్న ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి

ఘనంగా సీపీఐ(ఎం) 23వ జిల్లా మహాసభ

ఎర్రదండు కదంతొక్కింది. శనివారం నగరమంతా ఎర్రజెండాలు రెపరెపలాడాయి. సీపీఐ(ఎం) జిల్లా 23వ మహాసభల సందర్భంగా నిజామాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు తరలివచ్చారు. అందులో భాగంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రారంభమైన సీపీఐ(ఎం) ర్యాలీ రైల్వేస్టేషన్ మీదుగా రాజీవ్‌గాంధీ ఆడిటోరియం వరకు కొనసాగింది. ర్యాలీలో పెద్దఎత్తున నినాదాలు చేశారు -నవతెలంగాణ,నిజామాబాద్‌సిటీ/కంఠేశ్వర్



ముఖ్యుల ప్రసంగాలు ఫోన్‌లో నిక్షిప్తం చేస్తున్న ఓ కార్యకర్త



ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలు



మహాసభల సందర్భంగా ఆకట్టుకున్న సీపీఐ(ఎం) లోగో



ఆసక్తితో వింటూ.. సెల్‌ఫోన్లలో భద్రపరుస్తూ..



'లాల్ సలాం.. లాల్ సలాం..' పాట వింటూ చప్పట్లు కొడుతున్న టి.జ్యోతి, ఎస్.రమ



ఎరుపురంగు దుస్తుల్లో జోహన్‌జి ఓంకార్